ntnews.com



# మరోసారి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల
- కొత్తకోట పట్టణంలో ఇంటింటి ప్రచారం



రెండవ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఆల మంజుల , బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, నవంబర్ 25: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కడితే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శనివారం ఆమెతో పాటు కూతురు ఆల ప్రీతి పట్టణంలోని 1,2,3 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షమ పథకాలు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని , బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిపెస్టోను గడపగడపకు వివరిస్తూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుఖేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, ప్రశాంత్, బాలకృష్ణ, బీమ ప్రసన్నలక్ష్మి, బాబురెడ్డి, సంధ్య, కొండారెడ్డి, పద్మ, రాములుయాదవ్, తిరు పతయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనుద్దిన్, నాగన్నసాగర్, శ్రీనుజీ, వహిద్, సంధ్యశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

దేవరకద్ర,నవంబర్ 25: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఅర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం దేవరకద్ర మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మకపోవడంతో బీఆర్ఎస్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భగవంతుగౌడ్, కుర్వ రాందాస్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కాటన్ల పట్టివేత

దేవరకద్ర, నవంబర్ 25: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం కాటన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని చౌదర్‌పల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాంబుపాల్ రెడ్డి ఆటోలో 78 కాటన్ల మద్యాన్ని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించి మద్యం కాటన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం కాటన్లు

# మార్పు అంటే మంచిని చెడుగా మార్చుకోవడమా?

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, నవంబర్ 25: మార్పు అంటే.. మంచిని చెడుగా మార్చుకోవడమా అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. మూసాపేట మండలం జానంపేట అనుబంధ గ్రామం తాళ్లగడ్డకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు వెంకటయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, అంజలయ్యగౌడ్, రమేశ్, సత్తయ్యగౌడ్‌లతో పాటు పలువురు శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్పు కావాలని, ఒక్కసారి ఓటు వేయాలని కోరుతున్నారని మార్పు అంటే 24 గంటల కరెంట్ సరఫరాను 3 గంటలకు మార్చుకోవడమేనా అని ప్రశ్నించారు. ధరణితో రైతులకు ఫికర్ లేకుండా ఉందని. మళ్లీ రికార్డులను తెచ్చి పాత పంచాయతీలను పెట్టుకుందామా అన్నారు. రైతుకు ఇస్తున్న పెట్టుబడి సాయం రైతుబంధు , కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు, మైనా ర్టీ బంధులన్నీ బంద్ చేసుకుందామా అని ప్రజలను ప్రశ్నించారు. ఇప్పుడు ఎత్తిపోతల ద్వారా తీసుకొస్తున్న కృష్ణ జలాలను ఆంధ్రకు వదిలి మళ్లీ సాగునీటి కోసం గోస పడదామా.. అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన గురుకుల పాఠశాలలు, మెడికల్ కాలేజీలను మూసేసుకొని చదువుకునే ప్లిలలను మళ్లీ జీతాలు పెట్టి వారి బతుకులను బానిసలుగా మార్చుకుందామా అని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో ఊహించిన దానికంటే ఎక్కువగా జరుగుతున్న అభివృద్ధిని నిలిపేసి, గతంలో మాదిరిగా పనులు చేయకుండానే వారికి బిల్లులు డ్రా చేసుకునే అవకాశం ఇద్దామా అని అన్నారు. ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం పొందాలంటే ఇప్పుడు అధికారులు, మేము మీ గ్రామాలకు, మీ ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నాం.. మరి గతంలో మాదిరి సర్కారు కార్యాలయాలు, పైరవీకారుల చుట్టూ తిరుగిలే మార్పు కోరుకుందామా అని ప్రశ్నించారు. కాంగ్రెస పార్టీ కోరుకునే మార్పు కావాలో.. లేదా అందరికీ మేలు చేస్తున్న సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ సర్కారు కావాలో ఆలోచించుకొని ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి చేరిక..

కొత్తకోట,నవంబర్ 25: దేవరకద్ర నియోజక వర్గంలో ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. శుక్రవారం రాత్రి కొత్తకోట పట్టణానికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌గౌడ్, బాలమణెమ్మ, సయ్యద్‌లాల్, చాంద్‌పాషా, వెంకటేశ్, సీతారాములు, అజీం, రాజుయాదవ్, లక్ష్మి, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆల గెలుపే లక్ష్యంగా..

- బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర, నవంబర్ 25: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో కార్యకర్తలు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై గడపగడపకూ వెళ్లి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం మం డల కేంద్రంలోఎంపీపీ రమాదేవి, ముడా డైరెక్టర్ కర్ణం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయా వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఈసారి ఎమ్మెల్యే ఆలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు ఉప్పరి సత్యం సాగర్, శివనంద్, కుర్వ రాము, రాదకృష్ణ , యుగేందర్ రెడ్డి, చల్మారెడ్డి, సయ్యద్ జక్కి, బైండ్ల రాములు,బాలరాజు, శాలి ఆంజనేయు లు,శివ, చంటి, ఆశన్న , బద్రీ తదితరులు పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 25 : మూడు గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని ముచ్చటగా మూడోసారి ఓడించి రైతు కుటుంబాల ఐక్యతను చాటాలని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి సతీమణీ నల్లమద్ది విజయలక్ష్మి అన్నారు. శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో అమె స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా కాటవరం, తిమ్మాయిపల్లి, తిమ్మాయిపల్లితండా, రాంచంద్రాపూర్, కందూరు, శాఖాపూర్, గుడిబండ, పొన్నకల్, రాచాల తదితర గ్రామాల్లో బీఆర్స్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 25 : దేవరకద్ర నియోజక వర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి తిరుగు లేదని ఎంపీపీ పద్మావతి, బీఆర్ఎస్ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి అన్నారు. శనివారం మంలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మదనాపురం మండలంలో..

### కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), నవంబర్ 25: కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో శనివారం కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు గురించి, అలాగే ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అడ్డాకులలో..